రేవంత్‌రెడ్డి..ఖబడ్దార్

- మహిళా ఎమ్మెల్యేలను కించపరచడంపై బీఆర్ఎస్ ఆగ్రహం
- జిల్లావ్యాప్తంగా నిరసన వెల్లువ
- పలుచోట్ల సీఎం దిష్టిబొమ్మల దహనం

హుజూరాబాద్: అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

తెలంగాణచౌక్,ఆగస్టు 1: అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనుచిత వ్యాఖ్యలు చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. వారి వైఖరిని నిరసిస్తూ గురువారం జిల్లావ్యాప్తంగా ఆందోళనకు దిగాయి. పలుచోట్ల ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను దహనం చేశాయి. వెంటనే క్ష మాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం తెలంగాణచౌక్‌లో మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. మహిళలు సర్కారుకు వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధ్యతాయుత హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి సీనియర్ మహిళా శాసన సభ్యులను నిండు సభలో కించపరిచేలా మాట్లాడడం బాధాకరమన్నారు. మహిళా ఎమ్మెల్యేను అవమానం పరచడం అంటే తెలంగాణ అడబిడ్డలను అవమానించిట్లేన్నారు. నాయకులు ప్రశాంత్‌రెడ్డి, బొంకూరి మోహన్, శ్యాంసుదర్ ఉన్నారు.

హుజూరాబాద్, ఆగస్టు 1: హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇక్కడ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, పార్టీ మండలాధ్యక్షుడు సంగెం ఐలయ్య, కౌన్సిలర్లు అపరాధ ముత్యంరాజు, తాళ్లపెల్లి శ్రీనివాస్, కళ్లెపెల్లి రమాదేవి, కేసీరెడ్డి లావణ్య, మారెపల్లి సుశీల, రమేశ్, సురేందర్ రెడ్డి, రాజయ్య, పావనిగౌడ్, ఇమ్రాన్, శివకృష్ణ, సతీశ్, డీ శ్రీనివాస్ తదిరులు ఉన్నారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో..

మానకొండూర్, ఆగస్టు 1: అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ భగ్గుమన్నది. గురువారం మానకొండూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో కరీంనగర్– వరంగల్ రహదారిపై పల్లెమీద చౌరస్తావద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జీవీఆర్ మాట్లాడారు. ముఖ్యమంత్రికి మహిళలంటే ఆయనకు గౌరవం లేదన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల మాజీ జడ్పీవైస్ చైర్మన్ సిద్దం వేణు, మానకొండూర్ మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు గంట మహిపాల్, రావుల రమేశ్, గంప వెంకన్న, మహిపాల్‌రెడ్డి, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, గూడూరు సురేశ్, నల్ల గోవిందరెడ్డి, గట్టెపల్లి దీపక్, రామంచ గోపాల్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, శాతరాజు యాదగిరి, దండబోయిన శేఖర్, పిండి సందీప్, ఇస్కుల్ల అంజనేయులు, రాచకట్ల వెంకటస్వామి, ఆరెపల్లి కిరణ్, బోడ రాజశేఖర్, రాములు, మల్లేశం పాల్గొన్నారు.

కరీంనగర్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

అధికార మదంతోనే..

గంగాధర, ఆగస్టు 1: అధికార మదంతోనే సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వంతపాడడం హేయనీయమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఖండించారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు ఆధ్వర్యంలో నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. మహిళా ఎమ్మెల్యేలకు సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందులో నాయకులు సాగి మహిపాల్‌రావు. ఎండీ నజీర్, వేముల దామోదర్, దూలం శంకర్‌గౌడ్,వడ్లూరి ఆదిమల్లు, పంజాల ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

చిగురుమామిడి, ఆగస్టు1చిగురుమామిడి బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం హుస్నాబాద్ లోని అంబేద్కర్ రస్తా వద్ద నిరసన తెలిపారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు పెనుకుల తిరుపతి, ఆకవరం శివప్రసాద్, ఎండీ సర్వర్ పాషా, దుడ్డేల లక్ష్మీనారాయణ, రామోజు కృష్ణమాచారి పాల్గొన్నారు.

మానకొండూర్: నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, నేతలు

గంగాధర: మధురానగర్ చౌరస్తాలో..

కిష్టంపల్లి శివారులో మొక్కను నాటి నీరుపోస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

పచ్చదనం పెంపు భేష్

- వనమహోత్సవంలో రామడుగు ఆదర్శం
- కలెక్టర్ పమేలా సత్పతి

రామడుగు, ఆగస్టు 1:'పచ్చదనం పెంపులో రామడుగు మండలం ఆదర్శంగా నిలుస్తున్నది.. ఇందుకు అధికారులు చేసిన కృషి భేష్' అంటూ కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. రామడుగు, చిప్పకుర్తి, వెంకట్రాపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన వనమహోత్సవానికి కలెక్టర్ హాజరయ్యారు. మొదట రామడుగు నర్సరీని సందర్శించి పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. సింధూరం మొక్కలు ఎందుకు ఎదగలేకపోయయాని నిర్వాహకులను అడిగారు. ఈ మొక్కలను కవర్లలో కాకుండా నేటలపై పెంచాలని సూచించారు. చిప్పకుర్తి శివారులోని కమ్యూనిటీ ప్లాంటేషన్‌ను సందర్శించారు. ఇక్కడ ఇదివరకే నాటిన మొక్కలను పరిశీలించి, అధికారులతో కలిసి ఉసిరి మొక్కను నాటి నీరు పోశారు. అక్కడి నుంచి వెంకట్రాపుపల్లి అనుబంధ గ్రామం కిష్టంపల్లి శివారులోని గాయత్రి పంపుహౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో అధికారులతో కలిసి జామ మొక్కను నాటారు. ఇక్కడ నాటిన మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై అధికారులు వివరిణ ఇస్తూ చిప్పకుర్తి కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో వెయ్యి పండ్ల మొక్కలను నాటామని తెలిపారు. గాయత్రి పంపుహౌస్ ఆవరణలో గతేడాది 7వేలు, ఈ ఏడాది ఇప్పటికే 2వేలు మొక్కలు నాటామన్నారు. మరో వెయ్యి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు పేరొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గాయత్రి పంపుహౌస్ అధికారులతో మాట్లాడుతూ వర్షాలకు రోడ్లపై పడ్డ గుంతలను పూడ్చాలని, ఇక్కడి నుంచి యాష్‌ను తరలించిన స్థలంలో మరిన్ని మొక్కలు నాటాటించాలని సూచించారు. మొక్కల చుట్టూ నేల గులాబీ నాటడం ద్వారా అందమైన పూలతో పాటు మొక్క తడి ఆరకుండా ఉంటుందన్నారు. గ్రావిటీ కాలువకు ఇరువైపులా పూల మొక్కలను నాటాలని సూచించారు. రోడ్డుకు ఇరువైపులా గంతంలో నాటిన మొక్కలు బాగున్నాయని అధికారుల ను, సిబ్బందిని అభినందించారు. అనంతరం రామడుగు జడ్పీ స్కూల్‌కు చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను ఆంగ్లంలో కొన్ని ఫుల్‌ఫామ్స్ అడిగి సమాధానాలు రాబట్టారు. వెంట డీఆర్డీవో శ్రీధర్, ఏ పీడీ కృష్ణ, ఏడీఏ రామారావు, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈవో వేణుకుమార్, ఏవో యాస్మిన్, ఏపీవో రాధ, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ సత్యనారాయణ, జేఈ సత్యప్రకాశ్, హెచ్ఎం పద్మజ ఉన్నారు.

అంధ విద్యార్థులకు బట్టల పంపిణీ

బట్టలు పంపిణీ చేస్తున్న నర్సింగం

విద్యానగర్, ఆగస్టు 1: నగరంలోని 17వ డివిజన్లో గల ప్రభుత్వ అంధుల పాఠశాల విద్యార్థులకు ఎన్నారై, కాంగ్రెస్ సీనియర్ నేత వరాల లావణ్యా నర్సింగం గురువారం బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఈ కాలనీలో ఎందరో పేదలకు సహాయం చేశామని, భవిష్యత్‌లో నూ కొనసాగిస్తామని చెప్పారు. ఇక్కడ స్కూల్ ప్రిన్సిపాల్ నర్మద, సిబ్బంది భాస్కర్, ఉల్లోజు రమేశ్ ఉన్నారు.

'ఆదర్శ' ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విద్యానగర్, ఆగస్టు 1: కరీంనగర్‌లోని ఆదర్శ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం పెన్షనర్స్ భవన్‌లో ఫ్రీ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఆర్థోపెడిక్ సర్జన్ అనిల్‌కుమార్, యూరాలజిస్ట్ హృదయ్ కుమార్ 120 మంది పెన్షనర్లకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. హాస్పిటల్ ఎండీ డాక్టర్ సత్యనారాయణరెడ్డి పర్యవేక్షించారు.

207 మంది పంచాయతీ కార్యదర్శుల బదిలీ

కరీంనగర్, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ జిల్లాకు సంబంధించిన వివిధ కేటగిరీల్లోని పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాకు చెందిన 207 మంది గ్రేడ్ 1,2,3,4 కేటగిరీతోపాటు జూనియర్ పంచాయతీ అధికారులకు బదిలీ అయ్యారు. వీరిని వెంటనే విధుల్లోంచి రిలీవ్ చేయాలని ఎంపీడీవోలను కలెక్టర ఆదేశించారు. కార్యదర్శులకు కేటాయించిన గ్రామాల్లో జాయిన్ అయిన తేదీని ఇవ్వాలని సూచించారు.

రోడ్డుపై నాటేసి నిరసన

రామడుగు, ఆగస్టు 1: మండలంలోని గోపాల్‌రావుపేట నుంచి బూర్గుపల్లి వరకు రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నాయకులు గురువారం రోడ్డుపై నాటేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేశ్ మాట్లాడుతూ గోపాల్‌రావుపేట పాత బస్టాండ్ కూడలి నుంచి కిలోమీటర్ వరకు వర్షాల కారణంగా రోడ్డు దెబ్బతిన్నదన్నారు. తక్షణమే రోడ్డుతో పాటు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, లేదంటే స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు శివ, శ్రీనివాస్, చిరంజీవి, రవి, పర్శరాం, తిరుపతి, వినయ్, మహేశ్ ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కరీంనగర్ రూరల్: ఆగస్టు 1: రుణ మాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ చెర్లభూత్కూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పార్టీ నేతలు పాలాభిషేకం చేశారు. ఇందులో పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, మండలాధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి ఉన్నారు.

జయప్రదం చేయండి

విద్యానగర్, ఆగస్టు 1 : ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నేటి నుంచి చేపట్టనున్న సమ్మెను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్ పత్రిక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఈపీఎఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలో జమచేయాలి, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, ఐడీ కార్డులు ఇవ్వాలని, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్లు నెరవేరకపోవడంతో సమ్మెలోకి వెళ్తున్నామన్నారు.

నగదు బహుమతులు

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 1: కరీంనగర్ అల్ఫోర్స్ఈటెక్నో స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్‌లో మెడల్స్‌తో పాటు నగదు బహుమతులు గెలుచుకున్నట్లు చైర్మన్ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరిని అభినందించారు.

కరెంట్ షాక్‌తో ఒకరి మృతి

గంగాధర, ఆగస్టు 1: డిష్ వైర్‌ను సరి చేయబోతూ విద్యుత్ షాక్‌తో ఒకరు అక్కడికక్కడే మృతిచెందాడు. గంగాధర మండలం వెంకటాయపల్లికి చెందిన గుండు అంజయ్య(40) డిష్ వైర్లను సరి చేయడానికి కూలీ పనికి వచ్చాడు. వైర్లను సరి చేస్తుండగా అతడు పట్టుకున్న నిచ్చెన చెట్టుకొమ్మలకు తగలడంతో విద్యుత్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. వైర్‌ను కట్టేందుకు అంజయ్య కరెంటు స్తంభాన్ని ఎక్కడంతో షాక్ తగిలినట్లు ఏఈ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

PASSPORT LOST

★Gujje Manoher S/o Satyanarayana H.No. 7-6-11, Subramanyanagar, Vemulawada, Rajanna Sircilla Dist, my passport No. G3813699 Lost by travelling from my House to Thippapur Busstand, any one found please call 98859 10428.
NTK-000

PASSPORT LOST

★Vennampally Prashanth Sharma S/o Venkat Satya Narayana (Pass port No. R2046566 H.No. 18-108/1, Shanthinagar, Narsampet, Warangal), Present H.No. 3-86/1, Korapalli, Jammikunta, Karimnagar, my Passport Lost by travelling from House to Jammikunta, If anyone found please call 85228 70346.
NTK-000

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తాం

కేక్ కట్ చేస్తున్న మేయర్ సునీల్‌రావు

తెలంగాణచౌక్,ఆగస్టు 1: నగరంలోని ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తామని మేయర్ వై సునీల్‌రావు హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు మద్దెల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం వేడుకలు నిర్వహించారు. మేయర్, బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు చల్లా హరిశంకర్‌తో కలిసి జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ కలెక్టర్‌తో మాట్లాడి ఆటో యూనియన్‌కు స్థలం కేటాయించి, భవనాన్ని నిర్మించి ఇస్తామని, ఆటో అడ్డాల పక్కన పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు రామచంద్రం, ప్రధాన కార్యదర్శి సంపత్‌పటేల్, ఉపాధ్యక్షులు రామ్‌గోపాల్‌రెడ్డి, నరసింహనాయక్, ఆంజనేయులు, నాగభూషణం, కార్యదర్శులు సాగర్, సత్యనారాయణ, మహేందర్, సాదిక్, ప్రభాకర్, సంపత్ ఉన్నారు.

రచనలు చేయాలన్న ఆసక్తి గొప్పది

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 1: యువతకు రచనలు చేయాలన్న ఆసక్తి చాలా గొప్పదని జాతీయ యువజన అవార్డీ, న్యాయవాది ఏ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ లోని మంకమ్మతోటకు చెందిన యువ రచయిత పొన్నం చేతన్ గౌడ్‌కు జస్టిస్ కుమారయ్య కాలేజీ అడ్వకేట్స్ మిత్రబృందం ఆత్మీయ సత్కారం చేశారు. చేతన్ యువ రచయితగా తన కలం నుంచి 'ది లాస్ట్ ట్రెజర్స్', 'అద్వైత' రెండు పుస్తకాలు వెలువరించడం అభినందనీయమన్నారు. ఇక్కడ పొన్నం రజిత శ్రీధర్‌గౌడ్, లాయర్లు మంతెన సురేశ్ కుమార్, మోహన్, వినీత్‌కుమార్, మమత, కొత్త స్వతంత్రభారతి, తమ్మిశెట్టి భవాని, అట్ల ధీరజ్, మౌ లాలి, ఆడెపు దీనేశ్, కట్ట నవీన్, వెంకన్న, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

లండన్‌లో పొన్నం రవిచంద్రకు ఘన సన్మానం

సన్మానిస్తున్న తెలుగు సమాజం బాధ్యులు

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 1: కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు రచయిత డాక్టర్ పొన్నం రవిచంద్ర లండన్ వెళ్లిన సందర్భాన్ని పురస్కరించుకుని లండన్ తెలుగు సమాజం, తెలుగు అసోసియేషన్ ఆయనను ఘనంగా సత్కరించింది. సినీ రంగంపై మంచి పట్టు సాధించి నంది అవార్డు పొందిన రవిచంద్ర ఇటీవలే డాక్టరేట్ పొందడమే కాకుండా ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సౌత్ రీజన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన రవిచంద్రను సత్కరించుకోవడం ఆనందంగా ఉందని సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. ఇక్కడ సుధాకర్ రంగుల, జీవన మౌనిక, మాచర్ల ప్రవీణ్, వివేక్ వేముల, అభినవ్ వరాల, పీ సాత్విక్, విపుల్‌గౌడ్, నరేశ్ మర్యాల, సందేశ్ భోంగిర్వార్ ఉన్నారు.

బీసీ బాలుర హాస్టల్‌లో ట్రైనీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మానకొండూర్, ఆగస్టు 1: మండల కేంద్రంలోనీ బీసీ సమీకృత బాలుర వసతి గృహం, శ్రీనివాస్‌నగర్‌లో కేజీబీవీని ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో టాయ్‌లెట్స్ శుభ్రంగా లేకపోవడంతో వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం నాసిరకంగా ఉండటంతో సిబ్బందిని మందలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేజీబీవీ పాఠశాలలో రికార్డులు అప్‌డేట్ చేయాలని, ప్రతిరోజు విద్యార్థులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించాలని, దొమతెరలను అందుబాటులో ఉంచాలని సిబ్బందిని అదేశించారు. ఎంతవో మధుసూదనాచారి, హాస్టల్ వార్డెన్ ఇంతియాజ్‌అలీ పాల్గొన్నారు.

2 గంటలకే పల్లె దవాఖానకు తాళం

తాళం వేసి ఉన్న పల్లె దవాఖాన గది

గంగాధర, ఆగస్టు 1: సర్కారు వైద్యాన్ని పేదలకు చేరువ చేసే లక్ష్యంతో గత బీఆర్ఎస్ సర్కారు ఏర్పాటు చేసిన పల్లె దవాఖానల నిర్వహణలో వైద్యాధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గట్టుభూత్కూర్‌లో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానకు గురువారం మధ్యాహ్నం 2 గంటలకే సిబ్బంది తాళం వేసి వెళ్లిపోయారు. పలువురు రోగులు వైద్యసిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ విషయమై జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేయగా స్పందించలేదు.

ఓపెన్‌జిమ్‌ల ఏర్పాటుకు భూమిపూజ

కరీంనగర్ రూరల్: ఆగస్టు 1: కరీంనగర్ మండలంలోని చెర్లభూత్కూర్, చామనపల్లి, నల్లగుంటపల్లి, బహద్దూర్‌ఖాన్‌పేట, దుర్శేడ్, గ్రామాల్లో ఓపెన్‌జిమ్, హైమాస్ట్ లైట్స్ నిర్మాణ పనులకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, మండలాధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, నాయకులు బుర్ర నారాయణగౌడ్, బుర్ర హరీశ్ గౌడ్. గంగయ్య గౌడ్, విలాసాగర్ సంపత్, బురుగు తిరుపతిగౌడ్. కూర నరేశ్ రెడ్డి, స్వామిగౌడ్. నర్సింహారెడ్డి ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై సంబురాలు

వీణవంక: మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తెలంగాణచౌక్,ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ ఆధ్వర్యంలో నాయకులు తెలంగాణచౌక్‌లో గురువారం సంబురాలు జరుపుకున్నారు, పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. వర్గీకరణ ఉద్యమానికి నేతృత్వం వహించిన మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. అంజయ్య, నవీన్, రామస్వామి, జతేందర్, గోసికి శంకర్, బోయిన పల్లి చంద్రయ్య పాల్గొన్నారు.

వీణవంక, ఆగస్టు 1:ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. వీణవంకలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జి ఇంజం వెంకటస్వామి, నేతలు రేణుకుంట్ల సాగర్, అంబాల మధునయ్య, అరుణ్, సంపత్, పర్లపెల్లి తిరుపతి, బోయిని సమ్మయ్య, అకినపెల్లి సమ్మయ్య ఉన్నారు.

తీర్పు హర్షణీయం: సుంకె

గంగాధర, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ నేత గడ్డం స్వామి గురువారం వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశారు. విద్యా, ఉద్యోగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్నారని, గతంలోనే బీఆర్ఎస్ సర్కారు అసెంబ్లీలో వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసిందని గుర్తుచేశారు.

హుజూరాబాద్, ఆగష్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. మిఠాయిలు పంచి పెట్టారు. ఎస్సీ వర్గీకరణపై గత బీఆర్ఎస్ సర్కారు చిత్తశుద్ధితో వ్యహరించిందన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిందని గుర్తుచేశారు.

రామడుగు, ఆగస్టు1: ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పడంతో మండలంలోని తిర్మలాపూర్, గోపాల్‌రావు పేట, రామడుగు, వెదిర, వెలిచాల, దేశరాజ్‌పల్లి, రాంచంద్రాపూర్, లక్ష్మీపూర్, తదితర గ్రామాల్లో దళితులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, స్వీట్లను పంచారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ శంకర్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తడగొండ సత్యరాజ్‌వర్మ, బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు శనిగరపు అర్జున్, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు ఆరపెల్లి ప్రశాంత్ సుప్రీం తీర్పుపై హర్షం ప్రకటించారు.

చిగురుమామిడి, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును కాంగ్రెస్ స్వాగతిస్తున్నదని డీసీసీ అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. 30 ఏండ్ల మాదిగల సుదీర్ఘ పోరాటం ఫలించడం సంతోషకమరన్నారు. వర్గీకరణ ద్వారా దళితుల్లోని అట్టడుగు వర్గాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

వర్గీకరణతో సామాజిక న్యాయం

తెలంగాణ చౌక్,ఆగస్టు1: ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీం తీర్పుతో సామాజిక న్యాయం జరిగిందని ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 30 సంవత్సరాల వర్గీకరణ ఉద్యమానికి సుప